పత్రికాప్రకటన                                                    కాకినాడ, 26.8.2018

కాకినాడ ఆర్ అండ్ బి అతిధి గృహం ఆధునీకరణకరణ పనులను సత్వరం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

ఆదివారం సాయంత్రం స్థానిక ఆర్ అండ్ బి అతిధి గృహాన్ని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా సందర్శించి గెస్ట్ హౌస్ ఆధునీకరణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ నెల 31వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో జరిపే పర్యటన సందర్భంగా ఆర్ అండ్ బి అతిధి గృహంలో బస చేయనున్న దృష్ట్యా సదుపాయాలు, బధ్రత పరంగా అవసరమైన పనులను సత్వరం పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ కి ఆయన సూచించారు. అలాగే గెస్ట్ హౌస్ ప్రాంగణంలో లాండ్ స్కేపింగ్ తో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.

ఈ సందర్శనలో ఆర్ అండ్ బి ఎస్ఈ పిడి విజయకుమార్, ఈఈ కె.జె.ప్రకాష్, డిఈఈ కె.ఎస్.రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)